

హైదరాబాద్ వార్త

# నగరంలో నీటి కష్టాలు




- అడుగంటిపోతున్న భూగర్భ జలాలు
- పలు ప్రాంతాల్లో ఎండిపోతున్న బోర్లు
- వాటర్ బోర్డు ట్యాంకర్లకు డిమాండ్
- రోజుకు 3వేలకుపైగా బుకింగ్‌లు

**నగరానికి పక్కనేఉన్న జంట జలాశయాల నుంచి ప్రస్తుతం 12-15 మిలియన్ గ్యాలన్ల (ఎంజిడి)లను తరలిస్తున్నారు. మరో ఎంజిడిలవరకు పెంచుకునే అవకాశం ఉంది. అలాగే కృష్ణా మూడు దశలనుంచి పూర్తి స్థాయిలో 270 ఎంజిడిలు తీసుకునే అవకాశం ఉంది. అలాగే ఎల్లంపల్లి నుంచి 172 గోదావరి జలాలను తరలించడాని జలమండలికి ఆస్కారం ఉంంది. ఇందులో 60 ఎంజిడిల వరకు మిషన్ భగీరథకు తీసుకుంటుండగా దీంట్లో 40 ఎంజిడిలవరకు నగరానికి తరలించాలని ఇప్పటికే ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. అలాగే సింగూరు మంజీరాలనుంచి 120 ఎంజీడిల వరకు తీసుకునే వెసులుబాటు ఉంది. ఈప్రాజెక్టునుంచి నీటిసరఫరా పెంచితే నగరానికి నీటి కొరత తీరుతుంది.**

హైదరాబాద్, మార్చి 13,ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్‌లో నీటి కష్టాలు మొదలయ్యాయి. భూగర్భజలాలు అడుగంటడం, వాటర్ బోర్డు సరఫరా చేసే నీళ్లు సరిపోకపోవడంతో ట్యాంకర్లకుడిమాండ్ పెరిగింది. ఈనేపథ్యంలో బుక్‌చేసిన ట్యాంకర్లు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఎండలు ముదురుతుండటంతో నీటి అవసరాలు మరింత పెరిగాయి. దీంతో రోజుకు దాదాపు 3000లకుపైగా ట్యాంకర్లు బుక్‌అవుతున్నాయి. ఈఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో భూగర్భజలాలు అడుగంటు తున్నాయి. కొన్నిబోర్లుసైతం అడుగంటి పోయాయి. ముఖ్యంగా మాదాపూర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కొండాపూర్, గచ్చి బౌలి, మియాపూర్, కెపిహెచ్‌బి, నిజాం పేట్ తదితర ప్రాంతాల్లో బోర్లలో నిళ్లు అడుగంటాయి. దీంతో వాటర్‌బోర్డు చేసే నీటి సరఫరానే ఆధారంగా మారింది. ఈనేథప్యంలో వాటర్ ట్యాంక్‌బుక్ చేసుకుంటుఎన్నారు. సాధారణరోజుల్లో 500నుంచి 700వరకు ఉండే ట్యాంకర్ల బుకింగ్ ప్రస్తుతం మూడింతలు పెరిగాయి. ఈక్రమంలో ఫిల్లింగ్ స్టేషన్‌లవద్ద ట్యాంకర్లు బారులు తీరుతున్నాయి. ప్రస్తుతం వచ్చే బుకింగ్‌ల ఆధారంగా ట్యాంకర్లను వాటర్‌బోర్డు సరఫరా చేస్తున్నా రోజుకు కనీసం 500వరకు ఎపెండింగ్‌లో ఉంటున్నాయి. బుక్‌చేసిన 2,3గంటల తర్వాత కూడా సరఫరా చేసే పరిస్థితి కనిపించడం లేదు. నగర వ్యాప్తంగా 72 ఫిల్లింగ్ కేంద్రాలు ఉండగా వాటి పరిధిలో 650 ట్యాంకర్లు తిరుగుతున్నాయి.

**రాత్రి 10 గంటల వరకు సరఫరా..**

వాటర్ ట్యాంకర్లకు డిమాండ్ పెరగడంతో జలమండలి ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటివరకు సాయంత్రం 5గంటలవరకే తిరుగుతున్న నేపథ్యంలో అవసరమైతే రాత్రి 10గంటలవరకు సరఫరా చేస్తామని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా నీటికొరత ఉన్న ప్రాంతాలు గుర్తించి ఆయాప్రాంతాలకు ట్యాంకర్లు చేరేలా చూస్తున్నామన్నారు. అలాగే పిల్లింగ్ స్టేషన్‌లో సిబ్బంది కొందరు ట్యాంకర్లను పక్కదారి పట్టిస్తున్నట్లు తెలియడంతో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈనేపథ్యంలో పిల్లింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన సిసికెమెరాలను ఎప్పటికప్పుడు ప్రధాన కార్యాలయం నుంచి పర్యవేక్షిస్తున్నారు.

# రాబందుల రెక్కలు విరిచిన జిహెచ్‌ఎంసి అధికారులు

**ఖానామెట్‌లో కమర్షియల్ భవనం సీజ్ ● అయ్యప్పలో అక్రమ నిర్మాణం కూల్చివేత**

**రహదారులను ఆక్రమిస్తే కఠిన చర్యలు: ఏసిపి**

**వార్త ప్రభావం**


రహదారులనూ మింగుతున్న రాబంధులు..!
ఖానామెట్ ఖతం - 2
ప్రభుత్వ భూమిని పంచుకుంటున్నా పత్తాలేని అధికారులు




ఖానామెట్‌లో నిర్మితమైన వ్యాపార సముదాయాన్ని సీజ్ చేస్తున్న జిహెచ్‌ఎంసి సిబ్బంది

సైబరాబాద్ ప్రతినిధి, మార్చి 13 ప్రభాతవార్త: ప్రఖ్యాతిగాంచిన ఐటి సంస్థలతో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన హైటెక్‌సిటీలో రహదారులను ఆక్రమిస్తూ పుట్టుకువచ్చిన అక్రమ నిర్మాణాలపై 'వార్త' దినపత్రికలో ప్రచురితమైన వరుస కథనాలపై జిహెచ్‌ఎంసి అధికారులు స్పందించారు. ఖానామెట్‌లోని ప్రభుత్వ స్థలంలో రహదారిని ఆక్రమించి నిర్మించిన భారీ వ్యాపార సముదాయాన్ని బుధవారం చందా నగర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు సీజ్‌చేశారు. అనంతరం అయ్యప్ప సొసైటీలోని వంద అడుగుల రహదారిని ఆక్రమించి చేపడుతున్న ఏడంతస్తుల భవనం కూల్చివేత చర్యలు ప్రారంభించారు. సర్వేనెంబరు ఖానామెట్ 41/12, 41/13లలోని ప్రభుత్వ భూమిలో రహదారిని ఆక్రమించి చేపడుతున్న భారీ వ్యాపార సముదాయాన్ని వెలుగులోకి తెస్తూ ఈనెల ఐదవ తేదీన ప్రభాతవార్త దినపత్రికలో 'రహదారులను మింగుతున్న రాబందులు' అనే శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. మరుసటిరోజు ఆరవ తేదీన అయ్యప్ప సొసైటీలోని వంద అడుగుల రహదారిని ఆక్రమించి చేపడుతున్న ఏడంతస్తుల భవనంపై 'వంద అడుగుల రహదారిని బొందపెట్టారు' అనే శీర్షికన మరో కథనం ప్రచురితమైంది.


రహదారులను మింగుతున్న రాబందులు- 2
వంద అడుగుల రహదారిని బొంద పెట్టారు



అయ్యప్ప సొసైటీలోని వంద అడుగుల రహదారిలో చేపట్టిన అక్రమ నిర్మాణం కూల్చివేతను ప్రారంభించన దృశ్యం

ఈమేరకు స్పందించిన జిహెచ్‌ఎంసి అధికారులు బుధవారం సదరు నిర్మాణాలపై ఉక్కుపాదం మోపారు. చందా నగర్ సర్కిల్ ఎసిపి రాజ్‌కుమార్ ఆదేశాలమేరకు చైన్‌మెన్ ఐలయ్య తన సొబ్బందితో వెళ్లి ఖానామెట్‌లోని అక్రమ వ్యాపార సముదాయాన్ని సీజ్ చేశారు. అనంతరం అయ్యప్ప సొసైటీలోని వంద అడుగుల రహదారిని ఆక్రమించి చేపడుతున్న భారీ భవనం కూల్చివేత చర్యలు ప్రారంభించారు.

**ఆక్రమణలను సహించం: ఎసిపి రాజ్‌కుమార్**

ఖానామెట్, అయ్యప్ప సొసైటీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను సహించేది లేదని జిహెచ్‌ఎంసి చందానగర్ సర్కిల్ ఎసిపి రాజ్ కుమార్ బుధవారం ప్రభాతవార్త ప్రతినిధికి తెలిపారు. పలు కారణాలవల్ల అక్రమ నిర్మాణాలు పుట్టుకు వస్తున్నాయని కాస్త ఆలస్యమైనా అనుమతిలేని నిర్మాణాలను తొలగిస్తామని తెలిపారు. ముఖ్యంగా రహదారుల ఆక్రమణను ఏమాత్రం సహించమని, రహదారుల ఆక్రమణలవల్లే ట్రాఫిక్ జామ్ సమస్య పెరుగుతుందన్నారు.

## పాతబస్తీలో ఫ్లాగ్ మార్చ్



ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న సౌత్ జోన్ అడిషనల్ డిసిపి షేక్ జహంగీర్, హుస్సేనీఆలం సిఐ ఎస్.సురేందర్

చార్మినార్,మార్చి 13 ప్రభాతవార్త : పాతబస్తీ ప్రజలలో ఆత్మ విశ్వాసం పెంచటానికి బుధవారం హుస్సేనీఆలం పోలీసులు పలు ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలోని మూసా బౌలి, గులాబ్‌సింగ్‌బౌలి, పెట్లాబుర్జు, కోకాకితట్టి, కబూతర్‌ఖానా, చంద్రికపురంతో పాటు పలు ప్రాంతాలలో బుధవారం సాయంత్రం స్థానిక పోలీసులు,సిఐఎస్ఎఫ్ పోలీసులు కలిసి ఫ్లాగ్‌మార్చ్ చేశారు.ఈ సందర్భంగా సౌత్ జోన్ అడిషపల్ డిసిపి షేక్ జహంగీర్ మాట్లాడుతూ ఎన్నికలు నేపథ్యంలో పాతబస్తీ ప్రజలలో ధైర్యం,ఆత్మ విశ్వాసం కలిగించటానికి ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చార్మినార్ ఎసిపి పి.చంద్రశేఖర్, హుస్సేనీఆలం సిఐ ఎస్.సురేందర్,ఎస్ఐలు నవీన్,నర్సింహ్మాతో పాటు పలువురు పాల్గొన్నారు.

**పార్థివాడలో కార్డన్ సెర్చ్..** కామాటిపుర పోలీస్ స్టేషన్ పరిధిలోని పార్థివాడలో బుధవారం రాత్రి కార్డన్ సెర్చ్‌ను పోలీసులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య,అడిషనల్ డిసిపి షేక్ జహంగీర్, చార్మినార్ ఎసిపి పి.చంద్రశేఖర్,మీర్‌చౌక్ ఎసిపి వెంకటేశ్వర రావు,ఫలక్‌నుమా ఎసిపి బి.వై.స్వామి,కామాటిపుర పోలీస్ స్టేషన్ సిఐ కమలాకర్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు,సిబ్బంది కార్డన్ సెర్చ్‌లో ల్గొన్నారు.

## తండ్రి, ముగ్గురు కుమారుల ఆత్మహత్యకు కారణమైన 9 మంది రిమాండ్

**డబ్బుల కోసం బ్లాక్‌మేయిల్ చేసిన కొందరు విలేకరులు**



తండ్రి, ముగ్గురు కుమారుల ఆత్మహత్యలకు కారకులైన వారి వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ శ్రీనివాస్

నార్సింగి, మార్చి 13 ప్రభాతవార్త : తండ్రి, ముగ్గురు కుమారుల ఆత్మహత్యకు కారణమైన 9మందిని బుధవారం శంకర్‌పల్లి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. నార్సింగి ఏసీపీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డిసిపి శ్రీని వాస్ ఒకే కుటుంబంలో నలుగురి బలవన్మరణంకు సంబంధించిన కేసు వివరాలు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామానికి చెందిన రవి జలకల్‌లోని అగ్రికల్చర్ కార్యాలయంలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. ఇతడు 2022లో ఆఫీసు పనిమీద గుంటూరుకు వెళ్లాడు. అక్కడ తిరుపతిరావ్ అనే వ్యక్తి పరిచయం అయ్యి జిఎస్ఎన్ ఫౌండేషన్ మనీ సర్క్యూలేషన్ స్కీం గురించి వివరించి, సభ్యుడిగా చేర్పించాడు. ముందుగా రూ.2వేలు కట్టి ఈ స్కీంలో చేరితే 45రోజుల తరువాత కట్టిన డబ్బులు తిరిగి రావడంతో పాటు ప్రతీ నెల రూ.1000 చొప్పున ఆరు నెలల వరకు ఇచ్చే వారు. రవీ తన సొంత గ్రామానికి వచ్చి ఈ స్కీంలో పలువురిని సభ్యులుగా చేర్పించాడు. ఈ క్రమంలో వ్యాపారం బాగా జరిగి రవీ ఆదాయం పెరిగింది. 8.నెలల క్రితం నాగళ్ల శేఖర్, సుధాకర్‌ల వద్ద 0.39.గుంటల భూమిని కొనుగోలు చేశాడు. అందులో తన ముగ్గురు కుమారుల పేర్లపై ఎస్ఎంయు ఫంక్షన్‌హాల్‌ను కట్టిస్తున్నాడు. మూడు నెలల నుంచి జిఎస్ఎన్

మిగతా సిటీ 3వ పేజీలో

## రసాభాసగా మోడీ కిట్ల పంపిణీ

**భారీగా తరలి వచ్చిన లబ్ధిదారులు ■ కిట్లు అందకపోవటంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన చిన్నారుల తల్లితండ్రులు**



మోడీ కిట్ల కోసం వచ్చిన చిన్నారుల తల్లితండ్రులు

ముషీరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త: తల్లీ బిడ్డల సంపూర్ణ ఆరోగ్యం కోసం ముషీరాబాద్‌లో బీజేపీ నాయకులు చేపట్టిన మోదీ పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. బుధవారం ముషీరాబాద్‌లోని కాశిశ్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ ముఖ్య అతిధిగా లాంఛనంగా ప్రారంభించి వెళ్లారు. అనంతరం స్టేజిపై కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న కార్పోరేటర్ల వద్దకు కిట్ల కోసం చిన్నారుల తల్లి తండ్రులు ఒక్కసారిగా రావటంతో కార్పోరేటర్‌లు, నాయకులు వారిని కంట్రోల్ చేయలేక పోయారు. దీనితో కిట్ల కోసం వచ్చిన వారు బలవంతంగా అక్కడ ఉన్న కిట్లను లాక్కునే క్రమంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. చంటి పిల్లల ఏడుపులు, పెద్దల అరుపులతో ఆ ప్రాంగణంలో కాసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. కిట్లు ఇస్తామని పిలిపించారని, ఉదయం ఎనిమిది గంటలకు వచ్చినప్పటికీ మాకు కిట్లు ఇవ్వలేదని కొందరు తల్లులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కిట్లు ఇస్తారనే ఆశతో వస్తే కిట్లు రాక పోగా మా చెప్పులు సైతం పోయాయని మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఇద్దరు చిన్నారులు సైతం తప్పిపోవటంతో పోలీసులు వారిని గుర్తించి, తల్లి తండ్రులకు అప్పగించారు. కిట్లు తక్కువ రావటం, ప్రజలు ఎక్కువ మంది రావటంతో ఈ పరిస్థితి ఏర్పడిందని బీజేపీ నాయకులు తెలిపారు.

## లారీ కిందపడి డెలివరీ బాయ్ మృతి

గచ్చిబౌలి, మార్చి 13 ప్రభాతవార్త: గచ్చిబౌలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ కింద పడి ఓ డెలివరీ బాయ్ మ ృతిచెందాడు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం రేనిపట్ల గ్రామానికి చెందిన ఎరుకల ఆంజనేయులు(26) లంగర్‌హౌజ్‌లో నివాసం ఉంటూ జెప్టోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం మద్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో గచ్చిబౌలి జంక్షన్ నుంచి మోహదీపట్నం వైపు ఆంజనేయులు తన ద్విచక్రవాహనం మీద వెళ్తున్నాడు. ఈక్రమంలో గచ్చిబౌలి ఫ్లైఓవర్ సమీపంలోని సౌత్‌ఇండియా షాపింగ్ మాల్ ఎదురుగా ఆంజనేయులు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం అదుపుతప్పి వెనుక నుంచి ఆక్సిజన్ సిలిండర్ల లోడుతో వస్తున్న లారీ కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో లారీ ముందు చక్రాలు ఆంజనేయులు కాళ్లపై నుంచి వెళ్లడంతో రెండు కాళ్లు ఛిద్రమయ్యాయి. వెంటనే స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, మెరుగైన చికిత్స నిమిత్తం భేగంపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఆంజనేయులు మ ృతిచెందాడు. ఈమేరకు సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు ఆంజనేయులు మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఆంజనేయులు వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగిందా లేక ముందు ఉన్న వాహనాన్ని తప్పించబోయి లారీ కింద పడ్డాడా అనే విషయమై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## ప్రశ్నార్థకంగా ప్రభుత్వ పాఠశాలలు

**రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్**



కార్పొరేటర్ పావనీ వినయకుమార్‌తో కలిసి ప్రారంభిస్తున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

చిక్కడపల్లి, మార్చి 13 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదముందని, వాటికి పూర్వవైభవం తీసుకురావాల్సిన బాధ్యత పాలకులపైనే ఉందని రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. బుధవారం సాయంత్రం గాంధీనగర్ డివిజన్ ఎస్సార్టీలోని ప్రభుత్వ పాఠశాలకు సిఎస్ఆర్ నిధుల నుంచి డాక్టర్ కె.లక్ష్మణ్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాల కోసం ఆర్వో ప్లాంట్, విద్యార్థులకు మౌళిక వసతులు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఇటు ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థలపైన కూడా ఉందన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పూర్వ రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్ వంటి వారితో పాటు ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కూడా ఉన్నారన్నారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్, సీనియర్ బిజెపి నేతలు శ్రీకాంత్, నవీన్‌కుమార్, శ్రీనివాస్, అరుణ్‌కుమార్, జ్ఞానేశ్వర్, నీరజ్, సత్యనారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జనగణనలో కులగణన చేపట్టాలి

**బిసి బిల్లు పార్లమెంట్‌లో పెట్టాలని 'బిసి న్యాయ యాత్ర'**

**ఈ రెండు డిమాండ్లు అమలు**

**చేస్తామన్న పార్టీకే లోక్‌సభ ఎన్నికల్లో మద్దతు**

**లేకపోతే దేశవ్యాప్తంగా బిసిల ఉద్యమం తప్పదు**

**రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక**



'బిసి న్యాయ యాత్ర' లో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

సైఫాబాద్, మార్చి 13 ప్రభాతవార్త:జనగణనలో కులగణన చేపట్టాలని, పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ అనేక మంది బిసిలు బుధవారం నగరంలో 'బిసి న్యాయ యాత్ర' చేపట్టారు. జాతీయ బిసి యువజన సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ న్యాయ యాత్ర విద్యానగర్‌లోని బిసి భవన్ నుంచి ప్రారంభమై బషీర్‌బాగ్‌లోని శ్రీకనకదుర్గా అమ్మవారి దేవాలయం వరకు కొనసాగింది. ఈ యాత్రలో బిసి సంఘం, బిసి విద్యార్థి, యువజన, మహిళా, మేధావి వర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వందలాది మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ జనగణనలో కులగణన చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడీ పెంచడానికి అన్ని రాజకీయ పార్టీలు వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఐక్య మత్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, రైల్వే, ఎల్ఐసి, బిహెచ్ఇఎల్, బిడిఎల్, బ్యాంకింగ్, రక్షణ తదితర సంస్థలను ప్రైవేటు, కార్పోరేట్ పరం చేయరాదన్నారు. పై రెండు డిమాండ్ల సాధనకై పార్లమెంట్‌లో ఉన్న 34 రాజకీయ పార్టీలు జులైలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. ఈ న్యాయ యాత్రలో భరత్‌కుమార్‌తోపాటు బిసి నేతలు సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్, విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, నాయకులు పి.సుధాకర్, నందగోపాల్, ఉదయ్‌నేత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



మధురానగర్ సాయిరామకృష్ణంరాజు కమ్యూనిటీ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్

యూసుఫ్‌గూడ, మార్చి 13, ప్రభాతవార్త : వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్‌లోని సాగిరామకృష్ణంరాజు కమ్యూనిటీ హాల్‌లో మధురానగర్ సంక్షేమ సమితి వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గత మూడు రోజులుగా జరిగిన ఆటల పోటీలో విజేతలకు బహుమతులు అందించడం, మహిళా విభాగం వారిచే సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే మరియు బి.ఆర్.ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సినీనటి గాయత్రి భార్గవి, స్థానిక కార్పోరేటర్ దేదిప్య రావు, కోడె సాంబశివరావు, సత్యనారాయణ రాజు, ఉప్పలయ్య, మహిళా విభాగం సుగుణ, విజయవని, సుష్మ, పద్మావతి, చంద్రావతి, హారిత, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ డిఎస్పీ ప్రణీత్‌రావుపై మరో ఫిర్యాదు

హైదరాబాద్, మార్చి 13,ప్రభాతవార్త: ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల అదుపులో ఉన్న ఎస్ఐబి మాజీ డిఎస్పీ ప్రణీత్‌రావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మరో ఫిర్యాదు అందించింది. గత ప్రభుత్వ హయాంలో తనతోపాటు తనకుటుంబసభ్యుల ఫోన్లు ట్యాపింగ్ చేసి అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందుల పాలు చేశాడని వ్యాపారవేత్త శకణాల శ్రీధర్‌రావు పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు బుధవారం ఫిర్యాదు కాపీని ఆయన అడ్వకేట్ అరుణ్ పోలీసులకు అందజేశారు. ఈసందర్భంగా ఫిర్యాదులో పేర్కొన్న ప్రకారం ..ఓసంస్థలో ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్న సాంబశివరావు అనే వ్యక్తి తనతోపాటు వ్యాపారాలు చేస్తానని గత ప్రభుత్వ హయాంలో మంత్రులు, పోలీసు ఉన్నతాధికారులతో మంచి పరిచయాలు ఉన్నాయని చెప్పి నమ్మించాడని కొన్నిరోజుల తర్వాత తమ మధ్య గొడవలు రావడంతో అతన్ని దూరం పెట్టడం జరిగిందన్నారు. ఈనేపథ్యంలో ప్రణీత్‌రావుతో కలిసి తమ ఫోన్లు ట్యాప్ చేసి వ్యాపారాల్లో తలదూర్చడంతోపాటు 40కిపైగా కేసులు పెట్టించారని ఆరోపించారు. ఈవ్యవహారంలో ప్రణీత్‌రావు, ఐపిఎస్ అధికారి ప్రభాకర్‌రావుతో పాటు పలువురు ఉన్నట్లు తమకు అనుమానాలు ఉన్నాయని ఈవ్యవహారంపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. చాలాసార్లు తమతో మీరు ఎవరితో మాట్లాడుతున్నారో ..ఏంచేస్తున్నారో ప్రతి విషయం తెలుసునని బెదిరించారని రాజ్యాంగంలోని పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు, గోపత్యతకు భంగం కలిగించే విధంగా సదరు వ్యక్తి డిఎస్పీ ప్రణీత్‌రావుతో కలిసి తమపై కుట్రపూరిత చర్యలకు పాల్పడ్డానని ఈవ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని ఫిర్యాదులో కోరారు.



7వ వార్డు ఆఫీసర్స్‌కాలనీ రోడ్డును పరిశీలిస్తున్న వెన్నెల గద్దర్

## రూ.86 లక్షలతో రోడ్డు పనులకు శ్రీకారం : వెన్నెల గద్దర్

కంటోన్మెంట్, మార్చి 13 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 7వ వార్డు ఆఫీసర్స్ కాలనీలో 86 లక్షల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో రోడ్డు మరమ్మత్తులు చేపట్టనున్నట్లు కంటోన్మెంట్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి వెన్నెల గద్దర్ తెలిపారు. ఆఫీసర్స్ కాలనీలో సీనియర్ కాంగ్రెస్ నేత మర్రి అమరేందర్ రెడ్డి,బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాశ్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డుకు రావాల్సిన 45 కోట్ల టీపిటీ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిందన్నారు. అదే విధంగా రామక్రిష్ణపురం, సైనిక్‌పురి, ఆఫీసర్స్ కాలనీల్లో అధ్వాన్నంగా ఉన్న రోడ్ల మరమ్మత్తులు నిధులు మంజూరైనట్లు ఆమె తెలిపారు. రెండు, మూడు రోజుల్లో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు బిఆర్ఎస్ నేత తేజ్‌పాల్ తదితరుల పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి కృషి : రామక్రిష్ణ



4వ వార్డులో రోడ్డు పనులు ప్రారంభిస్తున్న బోర్డు సభ్యుడు రామక్రిష్ణ

అడ్డగుట్ట, మార్చి 13 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని బోర్డు సభ్యుడు జె.రామక్రిష్ణ తెలిపారు. బుధవారం 4వ వార్డు పికెట్‌లో లక్షలాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయానంద్, రాజమల్లేశ్, టోపి శంకర్, నాగభూషణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆస్పత్రిలో గ్లకోమా అవగాహన వారోత్సవాలు




గ్లకోమా అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు

సికింద్రాబాద్, మార్చి 13 ప్రభాతవార్త: సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో ఈనెల 16 వరకు గ్లకోమా (నీటికాసుల వ్యాధి) అవగాహన వారోత్సవాలను జరపుతున్నట్లు గాంధీఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు తెలిపారు. ఆస్పత్రి ప్రాంగణంలో గ్లకోమా అవగాహన ర్యాలీని జరిపారు. ఈ కార్యాక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లకోమా అవగాహనతో పాటు పరీక్షలు నిర్వహించి చికిత్సను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యాక్రమంలో నేత్రవిభాగం హెచ్ఓడి ప్రొఫెసర్ రవిశేఖర్, ఆర్ఎంఓ 1 డాక్టర్ సింధు, డాక్టర్ ప్రావిణ్య, డాక్టర్ సుజని వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికను నమ్మించి మోసగించిన వ్యక్తి అరెస్టు

కుత్బుల్లాపూర్, మార్చి 13 ప్రభాతవార్త: ప్రేమించానని పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఓ అమ్మాయిని మోసగించి అత్యాచారానికి పాల్పడిన ఓ యువకుడిని జీడిమెట్ల పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం చింతల్ రామిరెడ్డినగర్‌కు చెందిన ఐజాక్ నవీన్‌దీప్(38) ప్రైవేట్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఇదే ప్రాంతంలో నివసించే ఓ బాలికను మాటలతో నమ్మించి ప్రేమించానంటూ వెంటపడి నమ్మించాడు. త్వరలో పెళ్లిచేసుకుందామని మాయ మాటలతో నమ్మించి అ అమ్మాయిని లొంగదీసుకుని గర్భవతిని చేశాడు. ఈవిషయం అమ్మాయి తల్లిదండ్రులకు తెలిసి ఐజాక్ నవదీప్‌ను నిలదీయటంతో తనకేసంబంధం లేదంటూ దాటవేసాడు. దీనితో దిక్కుతోచని అమ్మాయి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించగా పోలీసులు సైతం ఎంత నచ్చచెప్పినా వికనపోవడడంతో ఐజాక్ నవదీప్‌పై ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసుతోపాటు ఫోక్సో కేసునింద నమోదు చేసి అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఈమేరకు జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి



సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందజేస్తున్న రాజశేఖర్‌రెడ్డి

నిజాంపేట్, మార్చి 13, ప్రభాతవార్త : బాచుపల్లి మండలం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో డివిజన్ 20 కాకతీయ నగర్‌లో గత నాలుగైదు సంవత్సరాల నుండి ఓపెన్ డ్రైనేజీ ప్రవహించడం వల్ల ప్రజలకు దుర్గంధమైన, భరించలేని వాసన దానికి తోడు దోమలు, ఈగల బెడద ఎక్కువై ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా దుర్వాసనతో రోగాల బారిన పడుతున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్‌రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రనాయక్, జగ్జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాకతీయ కాలనీవాసుల అభ్యర్థన మేరకు ఆ కాలనీలో పలు సమస్యలపై గతవారం రోజుల క్రితం పాదయాత్ర నిర్వహించారు. బుధవారం మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్‌ని కలిసి రాతపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. కమీషనర్ వెంటనే సానుకూలంగా స్పందించి అధికారులను ఆదేశాలు జారీ చేసి వెంటనే భూగర్భ డ్రైనేజీని ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రోళ్ల విష్ణు, మార్తమ్మ, వెంకటస్వామి, అడ్వకేట్ మల్లికార్జున్, కిరణ్ కుమార్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సుందర్ రామానాయుడు పాల్గొన్నారు.

## సనాతన హిందు దేవాలయ పరిరక్షణ సమితి నగర ప్రధాన కార్యదర్శిగా బి.ధనరాజ్



ధనరాజన్‌ను అభినందిస్తున్న బిజెపి ఎంపి అభ్యర్థి మాధవిలత

హైదరాబాద్, మార్చి 13 ప్రభాతవార్త: సనాతన హిందు దేవాలయ పరిరక్షణ సమితి నగర ప్రధాన కార్యదర్శిగా బి.ధనరాజ్‌ను నియమిస్తూ సంస్థ చైర్మన్ పుట్టి యాదగిరి నియామకపు పత్రాన్ని బుధవారం అందజేశారు. హిందు దేవాలయాలకు అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ధనరాజ్‌ను నియమిస్తున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విరించి హాస్పిటల్ ఎండి, హైదరాబాద్ బిజేపీ పార్లమెంట్ అభ్యర్థి మాధవీలత, ఆత్మీయ అతిథులుగా ముసారాంబాగ్ కార్పోరేటర్ బొక్కా భాగ్యలక్ష్మి, మధుసూదన్ రెడ్డి పాల్గొని ధనరాజ్‌ను అభినందించారు. ధనరాజ్‌ను నియమించడం సంతోషంగా ఉందని సంస్థ చైర్మన్ పుట్టి యాదగిరి పేర్కొన్నారు. ధనరాజ్ మాట్లాడుతూ తనకు అప్పగించిన భాద్యతను సమర్థవంతంగా నెరవేరుస్తానని చెప్పారు. దేవాలయాల అభివృద్ధికి పాటు పడుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు టి.యామన్ సింగ్, కోషాధికారి సిహెచ్. కాశిబుగ్గ బాబన్న పాల్గొన్నారు.

## గౌడ్‌లకు రెండు ఎంపీ స్థానాలను కేటాయించాలి

### తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయకమిటీ



ప్రసంగిస్తున్న బాలగౌని బాలరాజ్‌గౌడ్, చిత్రంలో రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయకుమార్‌గౌడ్, వైస్‌చైర్మన్ గడ్డమీది విజయకుమార్‌గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షుడు పాతగాని అయిలన్‌గౌడ్

హైదరాబాద్, మార్చి 13 ప్రభాతవార్త: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు గౌడ్‌లకు రెండు ఎంపి స్థానాలను కేటాయించాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయకమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయకుమార్‌గౌడ్, వైస్‌చైర్మన్ గడ్డమీది విజయకుమార్‌గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షుడు పాతగాని అయిలన్‌గౌడ్‌లు డిమాండ్ చేశారు. బుధవారం చిక్కడపల్లిలోని సమన్వయకమిటీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో గౌడ్‌లు క్రియాశీలకంగా ఉద్యమంలో భాగస్వాములు అయ్యారని, రాష్ట్రంలో 40లక్షల మంది గౌడ జనాభా ఉన్నారని, అయితే రాజకీయ ప్రాధాన్యత ఉంటేనే గౌడ సమాజిక వర్గం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీలలో అధిక జనాభా కలిగిన గౌడ్‌లకు గతంలో ముగ్గురు పార్లమెంట్ సభ్యులుండేవారని, నేడు ఒకరు కూడా లేకపోవడం అత్యంత భాదాకరమని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అటు లోకసభ, ఇటు రాజ్యసభకు ప్రాధాన్యత లేకపోవడం వల్ల గౌడ్‌లు అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు గత ఐదేళ్ళ నుంచి తగిన ప్రాధాన్యత లేకుండా చూస్తున్నారని, గౌడ సమాజిక పట్ల వివక్షత చూపడం సరైంది కాదన్నారు. తక్షణమే ఈ లోకసభ ఎన్నికల్లో ప్రతి పార్టీ రెండు ఎంపి సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే బిజెపి ఒక స్థానాన్ని కేటాయించిందని, మరొకటి కూడా గౌడ్‌లకు ఇవ్వాలని, లేనిపక్షంలో రేపు జరగబోయే ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత కల్పించని పార్టీలను ఎండగడుతామని హెచ్చరించారు. గౌడ్‌లకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించి సామాజిక న్యాయం చేకూర్చాలని కోరారు.

## వార్తా రిటైర్డ్ సిఈవో కెఆర్‌కె ప్రసాద్‌కు సతీవియోగం



ప్రేమలత

హైదరాబాద్, మార్చి 13,ప్రభాతవార్త: వార్తా తెలుగు జాతీయ దినపత్రిక మాజీ సిఈవో, సిఆర్‌పిఎఫ్ రిటైర్డ్ ఐజిపి, కెఆర్‌కె ప్రసాద్‌కు సతీవియోగం జరిగింది. ఆయన సతీమణి కె.ప్రేమలత ప్రసాద్ మంగళవారం మృతి చెందారు. వృద్ధాప్యంతో వచ్చే సమస్యలతో గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చికిత్సకోసం ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి మరణించారు. ప్రేమలత కలకత్తాలోని ప్రముఖ విద్యాసంస్థ సెయింట్ ప్రాన్సెస్ జెవిఆర్ స్కూల్‌లో ప్రధానో పాధ్యాయురాలుగా పనిచేశారు. ప్రస్తుతం వీరి కుటుంబం నగరశివారులోని శంకర్‌పల్లిలో నివాసం ఉంటుంది. కాగా ప్రేమలత అంత్యక్రియలను జుబ్లీహిల్స్ మహాప్రస్థానంలో పూర్తి చేశారు.

## సీఎం సలహాదారుడు కలిసిన నాయకులు



వినతిపత్రాన్ని అందజేస్తున్న శ్రీరాం శివకుమార్ తదితరులు

తార్నాక, మార్చి 13 ప్రభాతవార్త: సీఎం ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరాం శివకుమార్, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటి రాష్ట్ర చైర్మన్ ప్రొ.ఇటికాల పురుశోత్తం మర్యాదపూర్వకంగా కలిసి వివిద సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒ.యూ కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎందరో కవులపై రాయప్రోలు ప్రభావం

చిక్కడపల్లి, మార్చి 13 ప్రభాతవార్త: ఎందరో కవులపై రాయప్రోలు సుబ్బారావు ప్రభావం ఉందని సినీగేయ రచయిత, దర్శకులు జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు అన్నారు. వంశీ ఇంటర్నేషనల్ సంస్థ అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు ఆధ్వర్యంలో భావకవితా పితామహా, యుగకర్త ఆచార్య రాయప్రోలు సుబ్బారావు 132వ జయంది సందర్భంగా తొలి అచ్చతెలుగు అవధాని, త్రిగళావధాని స్రష్ట, కాశీకవి, కళారత్న డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాదుకు 'రాయప్రోలు-వంశీ జాతీయ సాహితీ జీవన సాఫల్య పురస్కారం-2024 ప్రదానోత్సవ సభ బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో జరిగింది. ప్రసారప్రవీణ, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు పురస్కారాన్ని ప్రదానం చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా గాయకుడు వైఎస్.రామకృష్ణ బృందం నిర్వహించిన దేశభక్తి గీతాల కార్యక్రమంఅందరిని అలరించింది.

# ముదిరిన ఫ్లెక్సీల వివాదం

## బిఆర్ఎస్ మహిళా కార్పోరేటర్‌పై మహిళల దాడి

యూసుఫ్‌గూడ, మార్చి 13, ప్రభాతవార్త : ఫ్లెక్సీల వివాదం ముదరడం తో పలువురు మహిళలు వెంగళరావు నగర్ కార్పోరేటర్ దేదిప్యరావు (బిఆర్ ఎస్)పై చేయి చేసుకున్న సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని 10రోజుల క్రితం యూసుఫ్ గూడ చెక్ పోస్ట్, వెంగళరావునగర్ తదితర ప్రాంతాలలో కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వీటి కారణంగా రోడ్డు ఇరుకుగా మారడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుందని వీటిని తొలగించాలని కార్పోరే టర్ దేదిప్య జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనితో జిహెచ్ఎంసి అధికారులు ఫ్లెక్సీలను తొలగించేందుకు మంగళవారం సాయంత్రం అక్కడికి వచ్చారు. ఈసందర్భంగా స్థానికంగా ఉండే మహిళలు వీరిని అడ్డుకుని వాగ్వాదానికి దిగారు. ఇదే విషయాన్ని వారు కార్పోరేటర్‌కు సమాచారం అందించారు. కార్పోరేటర్ దేదిప్య భర్త విజయ్ సహాయకుడు ఫయింతో కలిసి యూసుఫ్‌గూడ, చెక్‌పోస్ట్ వద్దకు కారులో వచ్చారు. రహదారిలో అడ్డుగా ఉన్న ఫ్లెక్సీలను తొలగించాల్సిందేనని స్పష్టం చేశారు. ఈసందర్భంగా ఇరుపక్షాల మధ్య మాటలు పెరిగి గొడవగా మారింది. స్థానికంగా ఉండే మహిళలు నలుగురు కారులో కూర్చున్న దేదిప్యపై దుర్భాషలాడుతూ చేయి చేసుకున్నా రు. కార్పొరేటర్ ఫిర్యాదుతో దాడికి పాల్పడ్డ నలుగురు మహిళలపై జూబ్లి హిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. దేదిప్య భర్త విజయ్ కారులో ఉన్న ఫయింలు తమతో దుర్భాషలాడారని తమపై దాడికి యత్నించారని సదరు మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్పోరేటర్‌పై మహిళలు చేయి చేసుకున్న వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్‌గా మారింది. కార్పోరేటర్ దేదిప్యరావుపై దాడి సంగతి తెలుసుకున్న జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా బుధవారం మధురానగర్‌లోని కార్పోరేటర్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డితో పాటు పల వురు కార్పోరేటర్‌తో కలిసి విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 10సంవత్సరాలపాటు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్పుడు ఏఒక్కరిపై కక్ష సాధింపు చర్యలు చేపట్టలేదని రాజకీయంగా ఎన్నికల సమయాలలో మాత్రం పోటీ పడేవాళ్ళం కానీ తర్వాత అభివృద్ధిపై దృష్టి సారించామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు నెలల్లో వందలమంది బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తూ వాళ్ళపైనే కేసులు పెడుతున్నారని ఈ సంస్కృతి ఏమాత్రం మంచిది కాదన్నారు. మహిళా దినోత్సవం జరుపుకుంటున్న రోజుల్లో ఓ మహిళా కార్పొరేటర్‌పై కొందరు దౌర్జన్యంగా దాడులు చేయడం దురదృష్టకరమని అన్నారు. ఈవిషయాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళతామని పేర్కొన్నారు.

## 9 మందికి రిమాండ్

మొదటి పేజీ తరువాయి..

వ్యాపారం నుంచి ఆదాయం రావడం ఆగిపోయింది. తన వద్ద సభ్యులుగా చేరిన వారు డబ్బులు తిరిగి ఇవ్వాలని రవీపై ఒత్తిడి పెంచుతున్నారు. ఈ విషయంను తెలుసుకున్న శంకర్‌పల్లికి చెందిన కొందరు విలేకరులు కలిసి రవిని బెదిరించి స్కీం పేరుతో తీసుకున్న డబ్బులు ఇవ్వలేదని, ప్రభుత్వ భూమిలో ఫంక్షన్‌హాల్ కడుతున్నావని పత్రి కలలో వార్తలు రాస్తామని బెదిరించారు. వార్తలు రాయవద్దంటే మాకు రూ.20.లక్షలు ఇవ్వాలని బ్లాక్‌మేయిల్ చేశారు. తేదీ 19-02-2024న తన భార్య పుస్తెల తాడు నల్లపూసల దండలు తాకట్టు పెట్టి రూ.2,50,000లను తెచ్చి విలేకర్లకు ఇచ్చాడు. శంకర్‌పల్లిలో ఉండే నాగరాజు, అతడి భార్య మనీలకు రూ.18,00,000లు ఇచ్చాడు. ఈ క్రమంలో మిగితా డబ్బులు ఇవ్వాలని విలేకరులు రవీపై ఒత్తిడి పెంచారు. ఒత్తిడికి మానసికంగా కుంగిపోయిన రవీ తేదీ 03-03 2024.న తన ముగ్గురు కుమారులకు ఉరివేసి, తాను కూడా ఉరేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. తన భర్త చావుకు కారణమైన వారిపై చట్టప రమైన చర్యలు తీసుకోవాలని రవీ భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని తిరుపతిరావ్, మంగలి శ్రీనివాస్, కుర్మ శ్రీనివాస్, వడ్డె మహేష్, సిరిపురం శ్రీనివాస్‌రెడ్డి, సనికే ప్రవీన్ కుమార్ ఆలూరి రాజు, మనీల, రామకృష్ణలను బుధవారం రిమాండ్‌కు తరలించా మని డిసిపి శ్రీనివాస్ వివరించారు. విలేకరులైనా, ఇతర ఏ రంగాలకు చెందిన వారైనా బెదిరించి డబ్బులు వసూలు చేస్తే చట్ట పరిధిలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఏసీపీ రమణాగౌడ్, ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

**IN THE COURT OF THE VII TH JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.**
**E.P. No: 1103 OF 2023**
**IN**
**ABR/CF. No: 664 OF 2015**

**BETWEEN :**
M/s. MANGALADAYAK CHIT FUNDS (P) LTD
**....DECREE HOLDER**
**AND**
MR. P. BALA MURALI KRISHNA & OTHERS
**...JUDGEMENT DEBTORS**

To
JD4 **Mr. Syed Habeeb,** W/as: Office Subordinate, W/at: O/o. Conservator of Forests, Hyderabad Circle, Opp: RBI, Saifabad, Hyderabad, R/o H.No: 8-3-228/678/199, Krishna Nagar, Yousufguda, Hyderabad.

Please take notice that the above Execution Petition was filed against you for recovery of Rs.**3,09,451-00** ( Rupees: Three Lakh Nine Thousand Four Hundred And Fifty One Only ) is posted on **21-03-2024** for your appearance and that if you fail to appear before the said Hon'ble Court on the said date at 10-30 A.M. and answer the claim other wise the Executive Petition will be decided on merit.

**( By Order of the Court )**
M /s. **G. Dhananjai, G.D.Shashidhar,**
Advocates,
3-5-100, Narayanguda, Hyderabad.

**IN THE COURT OF THE VII TH JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.**
**E.P. No: 1102 OF 2023**
**IN**
**ABR/CF. No: 305 OF 2017**

**BETWEEN**
M/s. MANGALADAYAK CHIT FUNDS (P) LTD.
**...DECREE HOLDER**
**AND**
MR. T.BABU & OTHERS
**...JUDGEMENT DEBTORS**

To
JD3 **Mr. Y.Venkatesh,** S/o. Y.Veeraiah., W/as: Office Subordinate, Emp.Code-25960258, W/at: T.S. Legislature Secretariat, Hyderabad, R/o H.No: 10-3-39, Telugu Basthi, Fathe Nagar, Hyderabad.

Please take notice that the above Execution Petition was filed against you for recovery of Rs.**1,92,647-00** ( Rupees: One Lakh Ninety Two Thousand Six Hundred And Forty Seven Only ) is posted on **26-03-2024** for your appearance and that if you fail to appear before the said Hon'ble Court on the said date at 10-30 A.M. and answer the claim other wise the Executive Petition will be decided on merit.

**( By Order of the Court )**
M /s. **G. Dhananjai, G.D.Shashidhar,**
Advocates,
3-5-100, Narayanguda, Hyderabad.

**IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD**
**E.P.No. 691 OF 2023**
**IN O.S.No. 938 OF 2017**

Between:
M/s. Associated Advertising Private Limited.
Having Registered office at Plot No 550/A1, Road No 92, Jubilee Hills, Hyderabad.
Rep. by its Authorised Representative P. Sudershan Reddy
..... Decree Holder
AND:
M/s. Unique Aesthetics Private Ltd.
Office at# Besides Kaman, Opp. Nissan Show Room, Road No 12, Banjara Hills, Hyderabad-500 096
Represented by Managing Director Mr. Ramadugu Ramdev Rao
.... Judgment Debtor

Please take notice that above-named petitioners have filed the above execution petition with a prayer to attach the movables lying in the suit schedule property ie., Office at: 489, Rd Number 12, NBT Nagar, Opp: Nissan Show Room, Banjara Hills, Hyderabad, Telangana 500034 and put the same to auction by selling the movables for the realization of decretal dues and pay the same to Decree Holder.

Please take notice that the above EP is posted on 02-04-2024 for your appearance on objections if any. Hence you are hereby summoned to appear in the said court either in person or by an Advocate on 02-04-2024 failing which the matter will be decided in your absence as per the law.

// By order of the Hon'ble Court /
Sd/- DIVYA RAI (Advocate)
# 302, 3rd Floor, Thirath Towers, Road No.7, Banjara Hills, Hyderabad -500034
Ph: 040-23350833


**VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I Vaddamanu Sarada Dakshayani W/o Badarinath Vaddamanu staying in Naga swetha Residency, RTC Colony, Madinaguda, Miyapur do hereby state on solemn affirmation as under i changed my name from Sarada Vaddamanu to Vaddamanu Sarada Dakshayani as per adhaar 2802 5458 3066 for all future purposes.
(Ro.No. 53941)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన**

నిట్ నం. 62/EE-6/CRZ/GHMC/2023-24 తేది: 12.03.2024
పని స్వభావం: జంక్షన్ అభివృద్ధి, BT రోడ్, పూడిక తీయుట, ఓపెన్ జిమ్, మరియు సి.సి రోడ్ వగైరా, అంచనా ధర (రూ. లక్షలలో) 118.20. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 13.03.2024 మ॥ 3.00గం॥ వద్ద. బిడ్స్ స్వీకరణకు చివరి తేది: 16.03.2024 మ॥ 03.00గం॥ వద్ద. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: శ్రీ ఎమ్. పీర్ సింగ్, EE, డివిజన్-6, CRZ,GHMC, హైదరాబాద్. ఫోన్ నం.9154960551. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.గమనిక: టెండర్ ప్రకటన యొక్క తేది తరువాత 1% బయానా పొందవలెను.
DIPR.No.11642-PP/CL/Advt/1/2023-24 తేది:13.03.2024 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ నం 6, చార్మినార్ జోన్, GHMC.

**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**

నిట్ నం.41/Cir-16/Engg-Divn-16/SBZ/GHMC/2023-24 తేది: 13.03.2024
పని పేరు: SBZ, అంబర్‌పేట సర్కిల్-16, బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో SBH మరియు SBI కాలనీ పార్క్‌లో, పార్క్ నిర్వహణ మరియు మైనర్ మరమ్మతు పనులకు నాన్ -Sor ఐటమ్‌లకు కొటేషన్‌లు కోరబడుతున్నవి. క్ర.సం.1 ప్రారంభ తేది: 14.03.2024 మ॥ 03.00గం॥ నుండి బిడ్ స్వీకరణకు చివరి తేది, సమయం: 18.03.2024 మ॥3.00గం॥ వద్ద. శ్రీ బి.వి.ఎస్. రాజు, EE, డివిజన్-16,సర్కిల్-16, అంబర్‌పేట,సికింద్రాబాద్ జోన్,GHMC, సెల్ .6309920591,6309919062. తదుపరి వివరాలకు ghmc.gov.in వద్ద చూడవచ్చును.
DIPR.No.11697-PP/CL/Advt/1/2023-24 తేది:13.03.2024 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,డివిజన్-16,SBZ,GHMC.

**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**

నిట్ నం.60/EE-14/GHMC/2023-24 తేది: 13.03.2024
పని పేరు: GHMC,KZ, గోషామహల్,డివిజన్ 14 క్రింద వివిధ పనులు. అంచనా మొత్తం/ లక్షలలో 21.20 బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం : 14.03.2024 ఉ॥11.00 గం॥ 18.03.2024 ఉ॥ 11.00గం॥. అధికారి పేరు,చిరునామా: EE, 5వ అంతస్తు, ఆబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, హైదరాబాద్, 9701111524. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,డివిజన్-14,GHMC.
DIPR.No.11709-PP/CL/Advt/1/2023-24 తేది:13.03.2024

**IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE , CITY CIVIL COURT: AT: SECUNDERABAD**
**O.S. NO. 167 OF 2024**

**BETWEEN:**
1.Gundaram Shobha W/o Late Gundaram Mohan Rao Suresh, Aged 63 years occ: Housewife, R/o. H.No. 3-6-216, BoosareddyGuda, Suman Colony, West Maredpally, Nehrunagar, Hyderabad, Telangana-500026
2. Gundaramsureshvishwanethra, S/o. Late Gundaram Mohan Rao suresh, Aged 36 years, occ: Business, R/o. H.No. 3-6-216, BoosareddyGuda, Suman Colony, West Maredpally, Nehrunagar, Hyderabad, Telangana-500026
**...Plaintiffs**
**AND**
1. The Tashildar, MARREDPALLY MANDAL,SECUNDERABAD, Hyderabad-50000.
**2. All concerned.**
**...Defendants**

Please take Notice to all concerned that the above Plaintiff have filed a O.S.NO. 167 of 2024 to be declared that the GundaramShobha and Gundaramsureshvishwanethraherein is the legal heir of LATE Gundaram Mohan Rao Suresh, S/o. G Mohan Rao Against the Defendants pending on the File of HONBLE XI JUNIOR CIVIL JUDGE COURT, CITY CIVIL COURT: AT SECUNDERABAD. Please take Notice further the above O.S.NO. 167 OF 2024 is posted on 8-4-2024 and Defendant No-2 is hereby directed to appear before the HONBLE XI JUNIOR CIVIL JUDGE COURT, CITY CIVIL COURT: AT SECUNDERABAD, either in Person or through advocate failing which the matter will be determined as per Law.

**( BY ORDER OF THE COURT )**
**(R.RAMA KRISHNA)**
ADVOCATE
Flat No.102, MRM Towers, Tarnaka, Hyderabad

**INT HE COURT OF THE HON'BLE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE cum IV MM RANGAREDDY DISTRICT, AT: L.B. NAGAR**
**O.S. NO. 166 OF 2024**

**BETWEEN:**
1. BILIKERE GOPAL RAO SRINIVAS, S/o B.Karigiri Gopal Rao, Aged about 66 years, Occ: Nil
2. PADMAKSHI, W/o B.Goapl Rao Srinivas, Aged about 63 years,Occ: Retd. Employee,
3. CHARUDESHNA B.S., S/o B.Sreenivasan Rao, Aged about 34years, Occ: Private Employee
All are R/o H.No. 7-111/111, 1st Floor, AnandNagur Colony, Mallapur, Balapur, RangaReddy District.
**...PLAINTIFFS**
**AND**
1. THETAHSILDAR, Balapur Mandal, RangaReddy District.
2. ALL CONCERNED **...DEFENDANTS**
To
D-2 ALL CONCERNED

**NOTICE**

The Plaintiffs had filed the above suit for Declaration to declare the Plaintiffs as the Legal Heirs of Late Bilikere Srinivas Vasudeva charya for legal status of family. The Hon'ble Court was pleased to order for publication of this notice for Respondent No2 i.e. All concerned and there appearance in the above Suit and the matter is posted on 02.04.2024 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
Hence,thisNotice.

**[BY ORDER OF THE COURT]**
Sd/-
**K. NARENDER REDDY,**
Advocate 9885404280
Flat No.404, Forth Floor, Ahmedguda, RangaReddy District.

**BEFORE THE DEBT RECOVERY TRIBUNAL II: AT HYDERABAD**
**O.A. NO 807 OF 2022**

BETWEEN:
Union Bank of India,
Prashasan Nagar Branch Prashasan Nagar, Road No.72, Jubilee Hills. Hyderabad 500110
....APPLICANT.
Vs
**1.** M/s. Biryani Ghar Foods Rep.by its Proprietrix Ms.Khansa Neha Ibrahim D/o Mr. Ibrahim Ali, Shop No.102, First Floor, MK Maphar Eternal, Sy.No.60 Hitec City Road. Madhapur, Hyderabad 500081
**2.** Ms.Khansa Neha Ibrahim D/o Mr. Ibrahim Ali, Shop No. 102, First Floor, MK Maphar Eternal,Sy No.60 Hitec City Road, Madhapur, Hyderabad 500081 .....DEFENDANTS

Whereas OA/80/2022 was listed before Hon'ble Presiding Officer/Registrar on 12/02/2024.

Please take summons in the above OA No.807 of 2022 filed by the applicant for recovery of money of Rs.87,22,733-14 p.s., (Rupees Eighty Seven Lacs Twenty Two Thousand Seven Hundred Thirty three and Fourteen Paise Only) against you.. The Honourable Tribunal ordered summons to you by way of paper publication in VARTHA daily news paper and posted the matter to 22.04.2024.

In accordance with sub section (4) of Section 19 of the Act you, the defendants are directed as under:
(1) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted:
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application pending hearing and disposal of the application for attachment of properties:
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are directed to appear before Registrar on 22/04/2024 at 10.30 AM failing which the application shall be heard and decided in your absence
Given under my hand and seal of this Tribunal on this the 15th day of February 2024

**(By order of the DRT II Hyderabad)**
Signature of the Officer Authorised to Issue Summons

# జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీలో 16 అంశాలకు ఆమోదం

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ



స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ విజయలక్ష్మీ, కమిషనర్ రోనాల్డ్‌రోస్ తదితరులు

హైదరాబాద్, మార్చి 13,ప్రభాతవార్త: జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ 16 అంశాలకు అమోదం తెలిందిం. బుధవారం జరిగిన సమావేశంలో మొత్తం 17అంశాలల్లో 16 అంశాలకు కమిటీ అమోదం తెలిపినట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ తెలిపారు. ముఖ్యంగా జిహెచ్ఎంసిలో అవుట్ సోర్సింగ్, రెగ్యూలర్ సిబ్బంది హాజరు పరిశీలన కొరకు మొబైల్ ఆధారిత ఫెసియల్ రికగ్నిషన్ ( ముఖగుర్తింపు ) బయోమెట్రిక్ అటెండెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలు చేయడానికి ఇప్రొక్యూర్‌మెంటన టెండర్‌కు ఆహ్వానం, ఆర్‌సిపురం రాయసముద్రం ట్యాంక్ మిషన్ కాకతీయలో కవర్‌కానీ ఇంటెక్ 1నుంచి ఇంటేక్ వరకు డ్రైనేజీ మళ్ళింపు, అలాగే రూ.5లకు అన్నపూర్ణభోజనం పథకానికి సంబంధించిన ప్రస్తుత ఏజెన్సీ హారేకృష్ణ మూమెంట్ ఫౌండేషన్ ఒప్పందం మరో రెండు సంవత్సరాలు పొడిగింపుకు ఆమోదం, ఉద్యోగుల అలెవెన్స్, పెన్షనర్లకు పెంచిన డిఏ , ఐఆర్ మంజూకు ఆమోదం, బేగంపేట్ ఆర్‌వోబికోసం రైల్వేస్టేషన్ వద్ద మరమ్మత్తులు, పునరుద్దరణ, సికింద్రాబాద్ రామకృష్ణాపూర్ రైల్వే స్టేషన్‌వద్ద ఆర్‌వోబి పునరుద్దరణ, ఎల్బీనగర్ చుటుపక్కల నాలుగు జంక్షన్లలో మల్టీలెవల్ ఫ్లైఓవర్ ,యూసఫ్‌గూడ, వెంగళ్‌రావు నగర్ డివిజన్‌లలో జంక్షన్ల అభివృద్ధి, కెపిహెచ్‌బి మూసాపేట్‌సర్కిల్‌లోని లులూ షాపింగ్ వద్ద రహదారి వెడల్పు, శేరిలింగంపల్లి చందానగర్ పిజెఆర్ స్టేడియం, చార్మినార్ జోన్ ,మెఘల్‌పురా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్లేగ్రౌండ్లలో ఉచిత శిక్షణకోసం గోపిచంద్ బ్యాడ్మింటన్ ఫౌండేషన్‌తో ఒప్పందంకు కమిటీ మోదం తెలిపినట్లు మేయర్ వివరించారు. ఈసమావేశంలో కమిషనర్ రోనాల్డ్‌రోస్‌తోపాటు స్టాండింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రూ.26 లక్షలతో సివరేజీ పైప్‌లైన్ పనులు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



సివరేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, బన్నాల ప్రవీణ్

**ఉప్పల్, మార్చి 13 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ ధర్మపురికాలనీ నుంచి సాయిరాంనగర్ కాలనీ వరకు రూ.26లక్షల వ్యయంతో చేపట్టనున్న సివరేజీ పైప్‌లైన్ పనులను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తున్నామని పేరొన్నారు. చిలుకానగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. అంతకు ముందు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం సంతోష్, డిజిఎం రజనీకాంత్‌రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్, బిఆర్ఎస్ పార్టీ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పల్లె నర్సింగ్‌రావు, కొండల్‌రెడ్డి, కె.జగన్, ఎస్.భాస్కర్, నరేష్, మాజీ కౌన్సిలర్ పల్లె రాజ్‌కుమార్‌గౌడ్, పండ్ల కిషన్, బింగి శ్రీనివాస్, మాస శేఖర్, జెల్లి మోహన్, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, మహేందర్, రమేష్‌గౌడ్, రామానుజం, కాలనీ సంఘం ప్రతినిధులు సుబ్బారావు, సాబేర్‌పాషా, మధుకర్‌రెడ్డి, వేణుగోపాల్, నరసింహా, నర్సింగ్‌రావు, దుర్గాప్రసాద్, వేణుగోపాల్, మాణిక్‌ప్రభు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం : ఆర్యవైశ్య నేతలు



సిఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసిన శ్రీనివాస్‌గుప్త తదితరులు

**సరూర్‌నగర్, మార్చి 13 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో హర్షం వ్యక్తం చేసిన మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం బుధవారం సిఎం రేవంత్‌రెడ్డికి పాలాభిషేకం నిర్వహించింది. సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర కేబినెట్ తీసుకున్న పలు కీలక నిర్ణయాల్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనేది ఉండడంతో బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం ఉదయం సంఘం అధ్యక్షుడు నాళ్ళ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ సర్కిల్‌లో రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి బిలకంటి కిరణ్ కుమార్ గుప్త హాజరై పాలాభిషేకం చేశారు. అనంతరం మండల ఆర్యవైశ్య సంఘం నాళ్ళ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సిఎం రేవంత్‌రెడ్డి, కార్పొరేషన్ ఏర్పాటుకు పోరాడిన తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీ నారాయణ గుప్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాలకు చెందిన మాజేటి మురళీధర్ గుప్త, బొగ్గారపు ఆంజనేయులు తొనుపునూరి శ్రీనివాస్‌గుప్త, విట్టా శ్రీనివాస్ గుప్తలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

**ఎల్.బి.నగర్, మార్చి 13 ప్రభాతవార్త:** పద్మశాలీల సంక్షేమం, అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పద్మశాలి సంఘం ఎల్బినగర్ సర్కిల్ అధ్యక్షుడు, ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత పేర్కొన్నారు. ఆర్కేపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఉన్న కార్పొరేషన్లు కేవలం చేనేత ఆధారంగా ఉన్న పద్మశాలి, చేనేత కుటుంబాలకి మాత్రమే అందుబాటులో ఉండేవని ముఖ్యమంత్రి, మంత్రివర్గ సహచరులు తీసుకున్న నిర్ణయం పద్మశాలి కులస్తులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. పద్మశాలి సంక్షేమం, అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని గతప్రభుత్వాలను అభ్యర్థించిన పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వృత్తి వెలుపల ఉన్న పద్మశాలీల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కొరకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణలో ఉన్న సుమారు 30 లక్షల మంది పద్మశాలీలకు ఒక భరోసా, విశ్వాసాన్ని కల్పించిందన్నారు.

## మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కప్పర సాయి కిరణ్‌గౌడ్



సాయికిరణ్ గౌడ్‌కు నియామకపు పత్రాన్ని అందజేస్తున్న హరివర్ధన్‌రెడ్డి

**నాచారం, మార్చి 13 ప్రభాతవార్త :** మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా మల్లాపూర్ కు చెందిన కప్పర సాయి కిరణ్ గౌడ్ నియమితులయ్యాడు, ఈ మేరకు మేడ్చల్ జిల్లా డీసీసీ ప్రసిడెంట్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, సంక్షేమ పథకాలు ప్రజలకు అందేవిధంగా చూస్తానని పేర్కొన్నారు. అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించిన సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ, ఎస్సీ,ఎస్టీ, బీసీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేపట్టాలి : అసిస్టెంట్ డైరెక్టర్ కె.సి. చౌదరి



సమావేశంలో ప్రసంగిస్తున్న చౌదరి, చిత్రంలో జయప్రద, అప్పారావు తదితరులు

**మలక్‌పేట, మార్చి 13 ప్రభాతవార్త :** విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేపట్టాలని ఎంఎస్ఎంఇ అసిస్టెంట్‌డైరెక్టర్ కె.సి.చౌదరి పేర్కొన్నారు. మూసారాంబాగ్‌లోని అవంతి కళాశాలలో మినిస్ట్రీ ఆఫ్ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో ఎస్టీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కెసి చౌదరి, బి.హరిత, సుధీర్‌వర్మ తదితరులు మాట్లాడుతూ స్టార్టప్‌లకు సంబంధించి వివిధ ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, విద్యార్థులు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఆవిష్కరణలు చేపట్టి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. వ్యవస్థాపకతతో విద్యార్థులకు పలు అవకాశాలు ఉన్నాయని వివరించారు. స్టార్టప్ కంపెనీలకు సంబంధించిన విధానాల గురించి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం సుమిత్‌జా, అవంతి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ హెచ్ఆర్ డైరెక్టర్ డాక్టర్ వై.జయప్రద, డైరెక్టర్ సాయిరాం, ప్రిన్సిపల్ అప్పారావు, ఎం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రూ.2 కోట్ల నిధులు : కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి



ఉప్పల్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి నిధుల మంజూరు పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, మార్చి 13 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మహర్దశ రానుందని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి రూ.2 కోట్ల నిధుల ప్రొసీడింగ్ పత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లుకు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుని వచ్చిన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పాఠశాల భవనం, ఇతర పనులకు రూ.2 కోట్లు కేటాయించారని తెలిపారు. ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో భవనాల నిర్మాణం, మౌళిక సదుపాయాల కోసం కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం.పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి గతంలో ఎంపిగా, నేడు సిఎంగా నిధులు కేటాయిస్తున్నారని కొనియాడారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, ఎలిజబెత్, అజీజ్, సీనయ్య, డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, లెక్చరర్ తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ నేతలు బాకారం లక్ష్మణ్, సి.రఘుపతిరెడ్డి, బజారు జగన్నాథ్‌గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్, ఆగంరెడ్డి, అనిల్‌కుమార్, రామకృష్ణ, తోకట రాజు, పి.లక్ష్మణ్, శివ, బాబు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ భరత్‌నగర్‌లో ఘనంగా శ్రీ భూలక్ష్మి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు



భూలక్ష్మిదేవి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, మార్చి 13 ప్రభాతవార్త :** ఉప్పల్ న్యూభరత్‌నగర్‌లో శ్రీ భూలక్ష్మిదేవి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భూలక్ష్మిదేవి, శ్రీ లక్ష్మిగణపతి, శ్రీ సుబ్రమణ్య, ధ్వజస్థంభ శిఖర, బలిపీఠ, గజవహనయంత్ర విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి శ్రీ మాధవనంద సరస్వతి స్వామి చేతుల మీదుగా ప్రతిష్ఠాపన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి, పలువురు ప్రముఖులు, కాలనీ సంఘం నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వామి మాధవనంద సరస్వతి స్వామి భక్తులకు ప్రవచనాలు భోదించారు. అమ్మవారి దయతో ఉప్పల్ నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆలయం అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందన్నారు. అనంతరం ఆలయంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కడిగె శేఖర్, ఆలయ కమిటి అధ్యక్షుడు అన్య వెంకటేష్, కాలనీ నేతలు అన్య బాలకృష్ణ, సలహాదారులు జాజుల నగేష్‌గౌడ్, శ్రీహరిగౌడ్, కొండ్ర శ్రీనివాస్, బ్రహ్మాచారి, బ్రహ్మయ్య, గడ్డం శ్రీనివాస్, వేముల దుర్గారెడ్డి, రమేష్‌చారి, సోడమ్మ, డి.లక్ష్మణ్, పి.వెంకటేష్, బీరం శ్యామ్, హరిశంకర్, ప్రభాకర్, నాగేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర వృత్తిదారులకు కార్పొరేషన్లు ఫెడరేషన్ నిధులు వెంటనే కేటాయించాలి

**తుర్కయంజాల్, మార్చి 13 ప్రభాతవార్త :** రాష్ట్రంలో 16 కుల వృత్తిదారులకు కార్పొరేషన్లు, ఫెడరేషన్ నిధులు కేటాయించి అందులో వడ్డెర ఫెడరేషన్‌కు నిధులు, చైర్మన్ కేటాయించకపోవడం సిగ్గుచేటని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో వడ్డర వృత్తిదారులపై చర్చ జరుపకపోవడం వడ్డెర వృత్తిదారులు విమర్శించడం సిగ్గుచేటన్నారు. వడ్డెర వృత్తిదారుల సమస్యలను పరిష్కరిస్తామని, వడ్డెర ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు విడుదల చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పుడు వడ్డెర వృత్తిదారుల సమస్యలను తుంగలో తొక్కిందన్నారు. అంతేకాకుండా వడ్డెర వృత్తిదారులకు 10 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిధులు కేటాయించి వడ్డెర వృత్తిదారుల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారుల పట్ల చిన్నచూపు తగ్గదన్నారు. వడ్డెర వృత్తిదారుల హక్కులైన గుట్టలు, క్వారీలపై హక్కులు కల్పించకుండా, వడ్డెర వృత్తిదారుల సమస్యలు పరిష్కారం చేయకుండా వడ్డెర వృత్తిదారుల బతుకులు ఎలా మారుతాయని విమర్శించారు. 50 సంవత్సరాలు దాటిన వడ్డెర వృత్తిదారులకు పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సామాజిక, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన వడ్డెర వృత్తిదారులకు 75 స్వాతంత్ర్య దేశంలో వడ్డెరవృత్తిదారులు తీవ్ర అన్యాయానికి గురయ్యారని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి వడ్డెర ఫెడరేషన్‌కు నిధులు కేటాయించాలని, లేనియెడల వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## అవిశ్వాసం వీగిన నేపథ్యంలో సబితా ఇంద్రారెడ్డిని కలిసిన కార్పొరేటర్లు, నేతలు



సబితారెడ్డిని కలిసిన డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి, కార్పొరేటర్లు: చిత్రంలో మేయర్ దుర్గ, పార్టీ నాయకులు

**సరూర్‌నగర్, మార్చి 12 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్‌పై అవిశ్వాస తీర్మాణం వీగిపోయిన నేపథ్యంలో అవిశ్వాస సమావేశాన్ని బహి ష్కరించి దుర్గ దీప్‌లాల్ పదవీచ్యుతురాలు కాకుండా కాపాడిన కార్పొరేటర్లలో పలువురు మంగళవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. డిప్యూటీ మేయర్ తీగల విక్రరెడ్డి, కార్పొరేటర్లు బొక్క రాజేందర్ రెడ్డి, సిద్దాల పద్మ అంజయ్య, ఎనుగుల అనిల్‌కుమార్ యాదవ్ తదితరులు సబితారెడ్డిని కలిసారు. ఈ సందర్భంగా వారు అవిశ్వాసానికి సంబంధించిన పలు విషయాలపై ఆమెతో చర్చించారు. అయితే సబితారెడ్డి, పలువురు కార్పొరేటర్ల సహకారంతో పదవి పోకుండా గట్టెక్కిన మేయర్ దుర్గ దీప్‌లాల్ కూడా మంత్రి వద్దకు వచ్చి తనకు అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, నాయకులు జె.శ్రీనివాస్ నాయక్, సిద్దాల పెద్ద బీరప్ప, సిద్దాల ఆగమయ్య, గడ్డమీది లక్ష్మణ్ ముదిరాజ్, దీప్‌లాల్ చౌహాన్, రాజ్‌కుమార్, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అబ్బనమోని గోపియాదవ్, బలరామకృష్ణలతో పాటు దేవ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధికి పెద్దపీట వేస్తాం : ఈటెల రాజేందర్



సమావేశంలో మాట్లాడుతున్న ఈటెల రాజేందర్

**ఎల్.బి.నగర్, మార్చి 13 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గం సంక్షేమానికి పెద్దపీట వేస్తామని మల్కాజ్‌గిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి, బిజెపి జాతీయ నాయకుడు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్‌లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈటెల రాజేంధర్ బుధవారం మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా మహవీర్ హరీనా డీర్ పార్క్ వాకర్స్ సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు నినదాలకే పరిమితమైన వాళ్ళమని నేడు భారతదేశం వైపు కన్నెత్తి చూసే సాహసం ఏ దేశం చేయడం లేదన్నారు. ప్రపంచ దేశాలు సైతం రెడ్ కార్పెట్లు వేసి భారత ప్రధాని నరేంద్ర మోడీని ఆహ్వానిస్తున్నారని తెలిపారు. భారత్‌ను అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలిపే దిశగా నరేంద్ర మోడీ అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలందరూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సీట్లలో బిజెపి పార్టీని గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో ఎల్బీనగర్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి, ఓబీసి మోర్చా ఉపాధ్యక్షులు చింతల సురేంద్రనాథ్‌యాదవ్, కార్పొరేటర్లు అరుణాసురేందర్‌యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, బీజేపీ నాయకులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఆర్ జయంతి వేడుకలు



బిఆర్ఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజశేఖర్‌రెడ్డి, రవికుమార్

**మలక్‌పేట, మార్చి 13 ప్రభాతవార్త :** దివంగత హైదరాబాద్ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి బూరు గ్గల రామకృష్ణారావు జయంతిని పురస్కరించుకుని మలక్‌పేట ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమంకోసం బిఆర్ఆర్ ఎంతో సేవ చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ఓబిసి సెల్ వైస్ ఛైర్మన్ చౌకి రవికుమార్, నాయకులు గంట్ల కృష్ణ, ఆకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## లయన్ జిల్లా గవర్నర్‌గా కృష్ణప్రసాద్ ఎంపిక

**ఉప్పల్, మార్చి 13 ప్రభాతవార్త :** లయన్ జిల్లా గవర్నర్‌గా ఉప్పల్‌కు చెందిన లయన్ వి.కృష్ణప్రసాద్ నియమితులైయ్యారు. ఈ మేరకు లయన్ అంతర్జాతీయ శిక్షణకేంద్రం కార్యాలయం చికాగోలో శిక్షణ ముగించుకుని వచ్చిన లయన్ వి.కృష్ణప్రసాద్‌కు పలువురు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో త్వరలోనే సమావేశాలు ఏర్పాటు చేసి లయన్స్‌క్లబ్ సేవలు విస్తరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హస్తినాపురం డివిజన్ సౌత్ కాలనీ అధ్యక్షులుగా మహేందర్‌రెడ్డి



సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్‌ను కోరుతున్న నూతన కార్యవర్గం

**వనస్థలిపురం, మార్చి 13 ప్రభాతవార్త :** హస్తినాపురం సౌత్ కాలనీ అధ్యక్షులుగా మహేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి హస్తినాపురం కార్పొరేటర్ సుజాతనాయక్‌ను ఆమె కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో పర్యటించాలని కోరామని ఆయన తెలిపారు. కార్పొరేటర్ సుజాతనాయక్ మహేందర్‌రెడ్డిని, కాలనీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పావనిలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్‌ను కాలనీలో పర్యటించి తమ సమస్యలను స్వయంగా చూసి పరిష్కరించాలని కాలనీ అధ్యక్షుడు కోరారు. అందుకు స్పందించిన కార్పొరేటర్ త్వరలో కాలనీకి వచ్చి సమస్యలను చూచి పరిష్కరించనున్నట్లు హామీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, రాంప్రసాద్, ఎస్ఎన్‌రెడ్డి, శ్రీకృష్ణ, హనుమంతరావు, సుమతి, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**తుర్కయంజాల్, మార్చి 13 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూరు క్యాంప్ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనకార్మికుల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు, స్వప్న మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు, మెస్ బిల్లులు, గుడ్డు బిల్లులు రాకపోవడంవల్ల పిల్లలకి వంట చేసి పెట్టడానికి అప్పులు చేసి వండి పెడుతున్న బిల్లులను సకాలంలో రాకపోవడంవల్ల వడ్డీలు, షాపులలో అరువు ఇవ్వడం లేదనడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, ఎన్నికల ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం బ్రేక్‌ఫాస్ట్ పెట్టమని, చెప్పడంవల్ల నాలుగు నెలల నుండి ఉదయం అల్పాహారం పెడుతున్న బిల్లులు ఇప్పటివరకు రాలేదని, వస్తాయో లేదో కూడా తెలియడం లేదన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులను వచ్చే విధంగా చూడాలని వినతి పత్రంలో కోరారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు, వంట సామాగ్రి, డ్రెస్ కోడ్, ఐడెంటి కార్డులు, జీవిత భీమా, సౌకర్యాలు కల్పించి వేతనాలు పెంచాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అలివేలు, గణేష్, లక్ష్మమ్మ, శిరీష, మల్లారి, రంగమ్మ, మంగ తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడి దరి చేరకుండా పరీక్షలు రాయాలి



విద్యార్థులకు పరీక్ష కిట్లను అందిస్తున్న శ్రీనివాస్‌యాదవ్

**హయత్‌నగర్, మార్చి 13 ప్రభాతవార్త:** విద్యార్థులు ఒత్తిడి దరిచేరనీయకుండా 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా రాయాలని బీజేపీ పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పెద్దఅంబర్‌పేటలోని జడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి విద్యార్థులకు ఏబీవీపీ ఆధ్వర్యంలో సమకూర్చిన పరీక్ష కిట్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు వెళ్లాలని, ముందుగా ప్రశ్నపత్రాన్ని పూర్తిగా పరిశీలించి సమయానుకూలంగా పరీక్షను రాయాలని సూచించారు. ముఖ్యంగా స్పెల్లింగ్‌లో తప్పులు దొర్లకుండా నీట్‌గా రాయాలన్నారు. విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. కార్యక్రమంలో మాస్ట్రో ఓవర్‌సీస్ సీఈవో తులసికృష్ణ, కిరణ్‌కుమార్, ఏవీబీపీ కార్యదర్శి ఎండిసోహైల్, బీజేపీ నాయకులు గూడెపుమధుగౌడ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి : మల్‌రెడ్డి



విద్యార్థులకు డ్రెస్సుల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**అబ్దుల్లాపూర్‌మెట్, మార్చి 13 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని మజీద్‌పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలతో పాటు ఉపాధ్యాయులకు వసతులు విద్యార్థులకు కావలసిన వసతులు ఏర్పాటు చేయడంతో పాటు వారికి అన్నివిధాలుగా తోడుంటానన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా తమ ప్రతిభ కనబరచాలన్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్‌లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూర రేఖామహేందర్ జెడ్పిటిసి బింగి దేవదాస్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు కొలను శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నకిలీ పత్రాలలో ప్రభుత్వ భూమి కబ్జా యత్నం

**ఉప్పల్, మార్చి 13 ప్రభాతవార్త :** రామంతాపూర్ కామాక్షిపురంలో తప్పుడు పత్రాలు సృష్టించి ప్రభుత్వ భూమి కబ్జా చేసేందుకు యత్నించిన వ్యక్తులకు కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీ సంఘం అధ్యక్షుడు దుర్గేష్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు, కోశాధికారి తుమ్మల రవి, కురుమూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కామాక్షిపురం వీధి నెం.8లో ప్లాట్లు నెం.189లో గల కోట్ల విలువైన రెండు వందల గజాల భూమిని తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారని తెలిపారు. ఈ భూమిని కబ్జాకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు : దొంతుల

**మలక్‌పేట, మార్చి 13 ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్‌లోని టిటిడి శ్రీ వెంకటేశ్వర స్వామివారి 4వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు కనుల పండువగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం రాత్రి మోహిని అవతారం, గరుథ వాహన సేవ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ లోక్ అడ్వయిజరీ కమిటీ ఉపాధ్యక్షుడు దొంతుల రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బుధవారం హనుమంత వాహన సేవ, గజవాహన సేవ, 14న సూర్య ప్రభ వాహన సేవ, చంద్ర ప్రభ వాహన సేవ, 15న రథోత్సవం, అశ్వ వాహన సపేవ, 16న చక్రస్నానం, ధ్వజారోహణం, 17న పుష్పయాగం వేడుక తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎల్ఎసి ఉపాధ్యక్షుడు రాఘవేందర్, టిటిడి డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, రంగు వెంకటేష్‌గౌడ్, ఉమా, బోజిరెడ్డి, వెంకటాచలపతి, పూర్ణచందర్, షణ్ముకేశ్వరదాస్, అనూప్ చక్రవర్తి, నరేందర్‌రెడ్డి, శివగణేష్, అధికారులు నిరంజన్, హరి తదితరులు పాల్గొన్నారు.